# అంతా అమ్మాయి కోసం

ఆనందకృష్ణ



ఆ రోజు మధ్యాహ్నం అడ్వొకేట్ ఆనందరావు కోర్టులో పనిలేకపోవడంతో ఇంటిదగ్గరే కూర్చు న్నాడు గేటు తీసుకు వస్తున్న అతనివైపు ఓసారి తేరబారిచూసి, "ఒరి బావా! నువ్వా , ఆనవాలు పట్టలేకపోయాను అంత పెద్ద మీసాలు పెంచేస్తే ఆనవాలు పట్టలేకపోయాను అమాంతం ఇలా వచ్చేశా వేమిటి? ఇరవయ్యో తారీఖున వస్తావన్నారు మీ నాన్నగారు—నాకూ నువ్వు అలాగే వ్రాశావు"

"అసలు నేను ఇరవయ్యోతారీఖున వద్దామను కున్నాను అయితే కలకత్తాలో రెండురోజులు ఆగి వద్దామనుకున్నాను తర్వాత ఆ ఉద్దేశ్యం వదలు కున్నాను నిన్న విశాఖపట్నంలో దిగాను ఇవేళ పొద్దున్నే బయలుదేరి వచ్చాను నిన్న విశాఖపట్నంనించి టెలిగ్రామ్ ఇచ్చాను నాన్నగారికి"

"ఆ టెలిగ్రామ్ ఇచ్చేది ఓరోజు ముందిస్తే ఎంత బావుండేది!?"

"ఏం. ."

"ఏం లేదూ సంవత్సరన్నర తరువాత మిలటరీ బావ వస్తుంటే పూలమాలలతో స్వాగతం చెప్పే వాళ్ళం. . స్టేషన్ దగ్గర"

"నువ్వు గులాబీల మాలలు పట్టుకువచ్చి స్వాగతం చెబితే ఏంలాభంరా . ఎవరైనా నీకు చెల్లెలుంటే పోనీ ఆ దారివేరు"

"మహా! నీకు చెల్లెలుందిలే—నాకుచెల్లెలు లేదుట నీకు ఉందేమిటి?"

"ఎవరూ—రమణరావా!? ఇందాకటినుంచి ఎవరో అనుకుంటున్నాను అసలుఆనవాలు పట్టలేకపోయాను కులాసాగా ఉంటున్నావా!? ఎప్పుడు వచ్చావు" ఆనంద రావు తల్లి రమణరావును పలకరించింది

"ఇప్పుడే వచ్చానండి—ఓ గంట అవుతుంది ఓ నెల్లాళ్ళ సెలవుమీద వచ్చాను ."

"అదేమిటో! ఏ మరీ పెద్దవాళ్ళలా ఆనవాలు పట్టలేకుండా " అంటూన్న ఆవిడ మాటలకు ఆనందరావు అడ్డువచ్చి,

"ఆ! మరేమిటనుకున్నావ్—మిలటరీ బావ. . భలేగా ఉందిలే బావా జనం భయపడి చస్తారు"

"సరేకాని మన లెక్చరర్‌గారేమంటున్నారు . ఉత్తరాలు వ్రాయడు ఇక్కడే ఉంటున్నాడా . ."

"ఇక్కడే ఉన్నాడు, అదేమిట్రా ఇంకా నిలు చునే ఉన్నావు!? నీకూ్కడా కూర్చోమని చెప్పా లేమిటి!?"

"ఇప్పుడు ఉత్తరాలు పోస్టు చెయ్యడానికి వచ్చాను ఇంటికివెళ్ళి ఇంకా చుట్టాలింటికి రౌండ్స్ ప్రభా కరాన్ని ఎప్పుడు కలనుకుందాం? రేపు పొద్దున్న కాలేజీకి వెడదామా!?"

"సరే నీకోసం రేపు కోర్టు ఎగకొట్టాలన్న మాట చూస్తాలే"

"చూడటమేమిటి? రేపు పది గంటలకు నీకోసం ఎదురుచూస్తాను .పోతాలా, పొద్దున్న పది గంటలకు' ...'మర్చిపోవద్దు అత్తయ్యగారూ—వెళ్ళి పోతున్నానండి"

"అదేమిటోయ్ అప్పుడే వెళ్ళిపోవడమేమిటి!? కాస్సేపు కూర్చో" అంది ఆవిడ లోపలనుంచి కేక పెట్టేటప్పటికి రమణారావు వెళ్ళిపోయాడు

* * *

రమణారావూ, ఆనందరావూ, ప్రభాకరరావూ ... ఓ మిత్రత్రయం ఇంచు మించు సమ వయ స్కులు అందరూ పాతిక సంవత్సరాలకు కొన్ని నెలలు ఇటో అటో—అంతే

రమణారావు బియ్యెస్సీ ఓ రెండు సంవత్సరాలు చదివి ఇంజనీరింగ్‌లో సీటువస్తే వెళ్ళిపోయాడు . ఇంజనీరింగ్ ప్యాసయి మిలిటరీ ఇంజనీర్ అయ్యాడు ఇంజనీర్ అవ్వడంతో ట్రైనింగ్ అయిన ఓ సంవ త్సరన్నరలోనే కేప్టెన్ అయ్యాడు రమణారావు మిలటరీలో జేరడానికి కారణం వాళ్ళ నాన్నగారే ఆయన డాక్టరుగారు రెండవ ప్రపంచయుద్ధంలో మిలటరీ డాక్టరుగాజేరి 'మేజర్' అయ్యి యుద్ధా నంతరం తిరిగి స్వగ్రామం చేరుకుని ప్రైవేట్ ప్రాక్టీస్ పెట్టారు ఆయన తన మిలటరీ అను భవాలు చెప్పి . . రమణారావుతో మిలటరీ అంటే



అభిమానంపెంచి మిలటరీ ఇంజనీర్ అయ్యేలా చూశారు డాక్టరుగారిపేరు కూడా "రావు" అయితే రమణా రావు—'కేప్టెన్' రావు—డాక్టరుగారు 'మేజర్' రావు.

ప్రభాకరం ఎమ్. ఎస్సి. పూర్తిచేసి తను బియ్యేసి చదివిన కాలేజీలోనే లెక్చరర్‌గా జేరాడు.

ఆనందరావు లా ప్యాసయ్యి బోర్డు తగిలించాడు

ప్రభాకరం, ఆనందరావూ, రమణారావూ చాలా సన్నిహితులే అయినా ఆనందరావూ రమణారావూ మరి కొంచెం ఆప్తులు. ఒకరికొకరు బంధువులైతే కాకపోవచ్చుకాని అంతకంటే దగ్గరివారే. వాళ్ల కుటుంబాలు తరతరాలనుంచి చాలా దగ్గరిస్నేహి తులు. ఆ మాటకొస్తే ఆ రెండుకుటుంబాలూ మూడుతరాలనుంచీ సన్నిహితులు. కేప్టెన్ రావూ.. అడ్వొకేట్ ఆనందరావూ.... వాళ్ల స్నేహానికి తగ్గట్టుగా 'బావా' అని పిలుచుకోవడం అలవాటు—దానికితోడు ఇద్దరికీ చెల్లెళ్లు లేకపోవడంతో ఆ పదాన్ని చాలా మామూలుగా వాడేసేవారు—పైగా ఇద్దరూ ఒకర్నొకరు దెప్పుకోవడంకూడా అలవాటే "నీకు చెల్లెలులేదంటే నీకు చెల్లెలు లేదని"

* * *

సరిగ్గా పదిగంటలకు అడ్వొకేట్ ఆనందరావు కేప్టెన్ రావుని పిలిచాడు వాళ్ళింటికివెళ్ళి. కేప్టెన్ రావు బొద్దుగా ఎదిగిన తనమీసాలను మరోసారి సరిచేసుకొని బయటకు వచ్చేశాడు వెంటనే ఆలస్యం చెయ్యకుండాను.

వాళ్ళిద్దరూ కాలేజీకి వెళ్లేటప్పటికి లెక్చరర్ ప్రభాకరరావు ఓ నలభైమంది 'అమ్మాయిల మధ్యలో....' నడిసముద్రంలో ఓడమునిగిన నావికుడిలా మొహంపెట్టి కూర్చున్నాడు ప్రాక్టికల్ హాల్‌లో ...

అమ్మాయి లందరూ వరండావైపుచూసి చిరు నవ్వుముఖంపెట్టి తలవంచేసుకోవడం ఎందుకో అతనికి అర్థంకాలేదు తనూ వరండావైపు చూసే వరకూనూ .

ఓ క్షణం బయటకు తేరబారిచూసి క్లాసు బయటకు వచ్చాడు ప్రభాకరం డిమాన్‌స్ట్రేటర్‌ను క్లాసు చూస్తూ ఉండమని.

కేప్టెన్ రమణారావుచూసి నవ్వు ఆగలేదు ప్రభా

మీ ఇంటిలో

# సపాట్ మలాము

ఉంచండి.




తామర, గజ్జి, పాదములలోని మరియు కాలి[వేళ్ళ మధ్య పగుళ్ళకు, మొటిమ లు, పుండ్లు, [వణములకు వాడవచ్చును.

మంటలుండవు
చర్మాన్ని నునుపుగను,
మృదువుగను వుంచును.

తయారుచేయువారు : సపాట్ & కంపెనీ, బొంబాయి-2.

ఏజెంట్లు :

ది [టేడ్ [ప్రొమోటింగ్ కార్పొరేషన్,

పి. బి. 350, విజయవాడ-2.



# కాల్గేట్ టూత్ [బష్

మీ దంతములను
ఎక్కువ శక్తివంతముగా
శుభ్రపరుచునట్లుగా
తయారైనది !




శాస్త్రోక్తముగా తయారు చేయబడిన కాల్గేట్ టూత్ [బష్ చాల సులభముగా పండ్ల సందులలోకి పోవును....లోపలిభాగము ను, వెలుపలిభాగమును ఎక్కువ శక్తివంతముగా శుభ్రపరుచును.... మెత్తగా తోమినచో చిగుళ్ళను గట్టి పరచును ! కాల్గేట్ టూత్ [బష్ వాడి మీ పండ్లను, చిగుళ్ళను జాగ్రత్తగా నుంచండి.

4 సైజులు: ★ పెద్దలకు ★ చిన్న వారికి ★ పిల్లలకు ★ పసిపిల్లలకు

★ గట్టివి ★ ఓమాదిరివి ★ మెత్తనివి

అంతేగాక డీలక్స్ ఆరోగ్యదాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగూడా లభించును !

శాశ్వతమైన శుద్ధిచేసిన నైలాన్ కుచ్చుల వలన ఇది బాగా మన్నుతుంది !




TB/G/12T




కరానికి.

"ఎప్పుడు బాబూ రాక ! ? ఏంబాబూ మీసాల మీద నిమ్మకాయలు నిలబెడతానని పందెంవేశా వేమిటి ఎవరితోనైనా ! ? ఏమిట్రా ఆ మీసాలూ నువ్వూనూ. ఎంత మిలటరీవాడివై తేమా[తం...... జనం జడుసుకునేరు...." అనేశాడు నవ్వేస్తూ.

కేప్టెన్ రమణరావు ఏం జవాబు చెప్పలేదు.

"రండి కేంటిన్‌కి పోయి కూర్చుందాం...." అంటూ ఆ ఇద్దర్నీ కాంటిన్ తీసుకుపోయాడు లెక్చరర్ [పభాకరం.

వాళ్ళు కేంటీన్‌వైపు తిరిగారోలేదో క్లాసులో ఉన్న నలభై మంది అమ్మాయిలూ ఘొల్లున నవ్వారు. అడ్వొకేట్ ఆనందరావుకీ [పభాకరరావుకీ వాళ్ళెం దుకు నవ్వి వుంటారో అర్థంఅయ్యింది కాని కేప్టెన్ రావుకి మా[తం అర్థంకాలేదు.... ఎలాగైనా మిల టరీవారు మామూలు విషయాలంటే అట్టే పట్టించుకోరు.

సంవత్సరన్నర తరువాత కలుసుకున్నారేమో కాంటిన్‌లో ఓ అరగంట పిచ్చాపాటివేశారు [పభా కరం తన కాలేజీ గొడవలు, రమణరావు తన మిలటరీ ఉద్యోగం గొడవల్తూ— ఆనందరావు తనకోర్టు గొడ వల్తూ—చెప్పుకుంటూను.

"ఇవాళ మధ్యాహ్నం క్లాసులు కేన్సిల్ చేశారు.. మరో గంటవుంటే నేనూ వచ్చేస్తాను. ఈ లోపుగా తక్కినవాళ్ళని కలుసుకుని రాకూడదు" [పభాకరం అన్నాడు.

'సరే' అంటూ కేప్టెన్ రావూ, అడ్వొకేట్ రావు వరండాలంట తిరుగుతూ కనిపించిన తెలిసిన వాళ్ళందర్నీ పలుకరిస్తూ మరోగంట తరువాత [పభాకరం దగ్గరకు తిరిగివచ్చారు.

"ఒక్కమాటు ఆఫీసుకువెళ్ళి అక్కడినుంచి వెళ్ళిపోదాం" అన్నాడు [పభాకరం. కేప్టెన్‌రావూ అడ్వొకేట్ రావూ ఆఫీసుబయుట వరండాలో నిలు చున్నారు. లెక్చరర్ రావు ఆఫీసులోకి వెళ్ళాడు.

పక్కనేఉన్న వెయిటింగ్‌రూమ్‌లోకి అమ్మాయిలు అందరూ మెల్లిగా జేరుకుని, తమ పుస్తకాలు సర్దు కుని తిరిగి ఇళ్ళకు వెళ్ళిపోతున్నారు. మధ్యాహ్నం క్లాసులు లేకపోవడంతో. పక్కనే నిలుచున్న కేప్టెన్ రావు వైపూ, ఆనందరావువైపూ ఓసారిచూసి, కేప్టెన్ రావు మొహంవైపు మరోసారిచూసి మొహానికి చేతిగుడ్డ అడ్డు పెట్టుకుని ఎంతో నవ్వు వస్తూంటే ఆపుకుంటూన్నట్టుగా వెళ్ళిపోతున్నారు. వాళ్ళ చూపులు కొంచెం ముందర కంగారు కలి గించినా కొంచెం సేపట్లోనే అలవాటయిపోయింది కేప్టెన్ రావుకి. వచ్చేపోయేవాళ్ళను చూస్తూ నిలు చున్నారు ఇద్దరూను.

ఉన్నట్టుండి కేప్టెన్ రావు ఓ అమ్మాయిని చూపిస్తూ, మెల్లిగా వాట్ బాడ్......ఇలాంటి అమ్మాయిని పెంచుకోకూడదురా మీరు......" అన్నా డు అడ్వకేట్ ఆనందరావుతో.

ఆ అమ్మాయి ఆనందరావువైపు ఓసారిచూసి కేప్టెన్ రావు వైపు చూసి రెండడుగులువేసి ఘొల్లున నవ్వింది. అంత[కితం అతి కష్టంమీద వచ్చేనవ్వును ఆపుకుంటూన్న, తక్కిన అమ్మాయిలందరూ విరగబడి

నవ్వేశా—

కేప్టెన్ రావుకి అర్థమయ్యింది ఆఅమ్మాయిలందరూ ఎందుకు నవ్వుతున్నారో. అనుకోకుండా చెయ్యి మీసాలమీదకు వెళ్ళింది. "చూడరా మొహం మీద నవ్వేసింది 'అల్లరి పిల్ల'"

ఆనందరావు నవ్వేసి వూరుకున్నాడు.

ఆరోజంతా కేప్టెన్ రావు ఇంట్లోనే గడిపేశారు ప్రభాకరం, ఆనందరావూనూ......

మర్నాడు పొద్దున్నే కేప్టెన్ రావు, "అత్తయ్యగారూ......" అంటూ కేకేసుకుంటూ ఆనందరావు ఇంట్లోకి వచ్చాడు.

హాల్లోకి అడుగు పెట్టగానే ఓ నిముషంలోసగం అక్కడేఉన్న అమ్మాయివైపు చూస్తూ, "నిన్న కాలేజీలో నన్ను చూసి నవ్విన అమ్మాయే. ఇక్కడ ఉందేమిటి చెప్మా" అనుకున్నాడు. అంతవరకూ అక్కడేఉన్న అమ్మాయి "కూర్చోండి" అనేసి లోపలికి వెళ్ళిపోయింది.

ఆనందరావు బయటకు వస్తూనే, "ఏం బావా మిలటరీ పంక్చుయాలిటీ—తొమ్మిదన్నర అంటే తొమ్మిదిన్నరకే వచ్చేశావ్... " పలుకరించాడు కేప్టన్ రావుని.

అంతలోమళ్ళీ పుస్తకాలు తీసుకొని బయటకు వచ్చింది ఆ అమ్మాయి

"సరూ......వీడెవడో తెలుసా..... మన డాక్టరు మామయ్యగారులేరూ—వాళ్ళ అబ్బాయి. మిలటరీ ఇంజనీర్.......ఇది 'సరోజ'రా మా పిన్నమ్మగారి అమ్మాయి. ఇక్కడ బియ్యే సెకండ్ ఇయర్ చదువుతోంది. మా అమ్మ, మా పిన్నమ్మని డబాయించి దీన్ని ఇక్కడ బియ్యేలో జేర్పించింది." ఒకళ్ళ నొకరికి పరిచయం చేశాడు ఆనందరావు.

"నిన్న కాలేజీలో సగంమంది అమ్మాయిలు సరోజను కాల్చుకు తిన్నారుట."

"మీ అన్నయ్యతో కూడా వచ్చిన మీసాలాయన ఎవరే' అంటూ.........

కాలేజీ అమ్మాయిల్లో సగంమందికి నీ మీసాలు చూస్తే భయం వేసిందిట—సగంమందికి నిన్ను చూస్తే నవ్వాగలేదుట......" మళ్ళీ అడ్వొకేట్ రావే అన్నాడు.

సరోజ అక్కడే నిలుచుంది.

కేప్టెన్ రావు, "నా మీసాలుచూస్తే అందరికీ అంత నవ్వొస్తోందా!?" అడిగాడు.

"లేడీస్ వెయిటింగ్ రూమ్‌లో అందరికీ అనుమానం వచ్చిందిట—'అవి నిజం మీసాలా లేకపోతే అతికించుకున్నావా!" అని జవాబిచ్చాడు అడ్వొకేట్ రావు.

"విన్నేవరూ చెప్పమనలేదోయ్......!? అందరూ అలా అనుకున్నారా—" మళ్ళీ ప్రశ్నించాడు కేప్టెన్ రావు.

"అన్నీ అబద్ధాలు—నేనేం అలా చెప్పందే!!?"

"పోనీ ఏం చెప్పారూ......!"

"ఊరికే అందరికీ నవ్వొచ్చింది. నవ్వాం అని చెప్పాను. అంతే!"

"వస్తానండీ—కాలేజీకి టైమ్ అయిపోయింది" అంటూ సరోజ కాలేజీకి వెళ్ళిపోయింది.

"నిన్న కాలేజీలోనే చెప్పకపోయావురా మా చెల్లెలే వని. "

"ఎలాగా తెలుస్తుందికదా—ఇవాళ కాకపోతే రేపు. అని ఊరుకున్నాను."

జవాబిచ్చాడు ఆనందరావు......"నేను నీతోపాటు పదిన్నరవరకే ఉంటాను. తర్వాత కోర్టుకి వెళ్ళిపోవాలి......" జ్ఞాపకంచేసి కేప్టెన్ రావుతో బయలుదేరాడు ఆనందరావు.

* * *

రోజులు గడుస్తున్నాయి. కేప్టెన్ రావు ఓవారం పదిరోజులు దగ్గర ఊళ్ళలోఉన్న బంధువులనందర్నీ చూసి వచ్చాడు.

ఆనందరావూ వాళ్ళింట్లోనో, కేప్టెన్ రావు ఇంట్లోనో ఏవో కబుర్లు చెప్పుతూ గడిపేసేవారు ఆ రావుత్రయం. ఆ కేప్టెన్ రావు ఊళ్లో ఉన్నంత కాలం......మధ్య మధ్యలో సరోజ కూడా కలుస్తూ వుండేది సరోజ స్వతహాగా, చాలా చలాకీగా ఉంటుంది దాంతో అన్నయ్య కూడా ఉండటంతో చాలా ధైర్యంగా, చలాకీగా మాట్లాడుతూ ఉండేది.

కేప్టెన్ రావు మీసాలు ఊళ్లో చాలా దుమారం లేపాయి......మేజర్ రావుగారు ఊళ్లో చాలా మందికి తెలియడంవల్ల కేప్టెన్ రావుని చూసిన వాళ్ళందరూ మేజర్ రావుగారి అబ్బాయి అని చెప్పుకునేవారు.

మేజర్ రావుగారు మామూలుగా మీసాలూ, ట్రిమ్మింగ్‌మీదా ఓ అథారిటీ—అటువంటి ఆయనే కేప్టెన్ రావును మార్చలేకపోయారు ఎంతకూ వినక

విమర్శకుడు: నీ కావ్యవల్సింది అంతా యివ్వలేకపోతే ఆ ప్రభుత్వం ఏం చేయగలదుటా?

కవి: నీకు ఉన్నదంతా తీసుకోగలదు.

వెంకటేశ్వర్లు (పోర్టునోవో)

పోవడంతో నవ్వేసి వూరుకున్నారు. 'వాడిఇష్టం' అనేసి, కేప్టెన్ రావు ఎవరి మాటా వినలేదు......

* * *

కేప్టెన్ రావు 'బర్త్‌డే' ఆరోజు.

మేజర్ రావుగారి డ్రాయింగ్‌రూమ్ కళకళలాడుతోంది.

ఆయన ప్రపంచయుద్ధంలో వివిధ దేశాలూ చూశారని చెప్పడానికి ఆ డ్రాయింగ్‌రూమ్‌లో వివిధమైన వస్తువులే నిదర్శనంగా కనుపిస్తాయి. దానికి తోడు దేశంలో నలుమూలలనుంచి సేకరించిన బొమ్మలూ.......చూడ ముచ్చటగా కనుపిస్తుంది.

మేజర్‌రావుగారు ఊళ్లో పేరుగల డాక్టరుగారు. దేశంలో పలు ప్రాంతాలనుంచివచ్చి ఆ ఊళ్లో ఉద్యోగం చేస్తున్న పెద్ద ఆఫీసర్లందరూ విధిగా మేజర్ రావుగారికి తెలిసి తీరాల్సిందే.

మేజర్ రావుగారికి......కేప్టెన్ రావు ఒక్కడే కొడుకు. అందువల్ల కెప్టెన్ రావు 'బర్త్‌డే' జోరుగా జరుపుతూ ఉంటారు.

మేజరు రావుగారు కలుపుగోలు తనానికీ—కబుర్లకూ పెట్టిందిపేరు. ఎంతపని తొందరతో వెళ్ళిపోదామనుకుంటూన్నవాడైనా మరో కొంచెంసేపు ఆయనతో మాట్లాడేతే బావుంటుంది అని కాస్సేపు అక్కడే ఉండిపోతాడు ...... దానికితోడు ఏమైనా పార్టీలుఅంటే ఆయనకు ఎక్కడలేని ఉత్సాహం. నలుగురినీ నాలుగు మాటలు అని గోలచేస్తూ ఉంటారు.

సుమారు ఓ ముప్ఫై, నలభైమంది కూర్చున్నారు ఆ విశాలమైన డ్రాయింగ్‌రూమ్‌లో. మేజర్ రావుగారు కాలక్షేపంకోసం ఓ ఆట చెబుతే ఆడుతున్నారు.

ఆ ఆటలో గెల్చిన వాళ్లేం చెబుతే అది ఓడిన వాళ్లు చెయ్యాలి—చేసి తీరాలన్నమాట. నానా అల్లరి చేస్తున్నారు. ఒకళ్ళని పాడమంటున్నారు...మరొకరు డాన్సు చెయ్యమన్నారు—మరొకర్ని పదమూడో ఎక్కం అప్పచెప్పమన్నారు. చివరకు కేప్టెన్ రావు ఓడిపోయాడు. .. అతను చెయ్యవలసినపని నిర్ణయించడం 'సరోజ' వంతైంది... ..ఏం చెబుదామా అని ఆలోచిస్తోంది. కేప్టెన్ రావు తల్లి సరోజ చెవులో ఏదో చెప్పింది. సరోజ నవ్వేసి బుర్ర వంచేసింది చెప్పాలా వద్దా అని ఆలోచిస్తున్నట్టు.....

"తొందరగా చెప్పు......ఆలస్యం అయిపోతోంది" మేజరు రావుగారు తొందర పెట్టడం మొదలు పెట్టారు.

"ఊ" చెప్పు. భయమెందుకూ......" తొందర చేసింది మేజర్ రావుగారి భార్య.....పక్కనే కూర్చున్న మేజరు రావుగారి చెవులో ఏదో చెప్పింది.

సరోజకి ఏం చెప్పాలో తోచలేదు. కేప్టెన్ రావు నిశ్శబ్దంగా కూర్చున్నాడు. 'ఏం చెబుతుందో చూద్దాం అన్నట్టుగా'.

"అరేయ్ తను సిగ్గుపడుతోందికాని..... తన తరఫున నేను చెబుతాను. నీ బొద్దుమీసాలు—అందర్నీ భయపెడుతున్నాయిట—తీసెయ్యమంటోంది"

పొట్ట చెక్కలయ్యేలా నవ్వేశారు అందరూ...... సరోజ కూడా గొంతు కలిపింది. కేప్టెన్ రావు "మీరు చెప్పటం కాదు. తనవే చెప్పమనండి!" నసిగాడు. అందరూ నవ్వుతున్నారు కాబట్టి ఆ గొడవలో 'సరోజ' కూడా మెల్లిగా అనేసింది. దాంతో మరో అయిదు నిముషాలపాటు మళ్ళీ నవ్వులు.

"ఇంకా చూస్తావేరా...... తప్పదు ఏం చేస్తాం.... సంవత్సరన్నరనుంచీ పెంచావు పాపం! ఏం చేస్తాం—ఋణం తీరిపోయింది......" మండుతున్న నిప్పులో నూనె పోసినట్టు విసిరాడు ప్రభాకరం మాటలను.

"ఆట అన్న తరువాత ఆటేరా.....కావాలంటే మళ్ళీ వారం రోజుల్లో మీ ఊరెడతావుగా. అక్కడ పెంచుకుందువుగానిలే" ఓదార్చాడు మేజరు రావు గారు.

కేప్టెన్ రావు మీసాలను 'బావుండలేదు' అని అన్నవాళ్ళందరూ (ఇంచుమించు అందరూ అలా అన్నవాళ్లే అక్కడ ఉన్నవాళ్ళు) కేప్టెన్‌రావు సరోజ చెప్పినట్టు చేసితీరాలన్నారు. చివరకు కేప్టెన్‌రావుకు మర్నాడు పొద్దున్నవరకూ టైమ్ ఇవ్వడానికి నిర్ణయించారు. మొత్తానికి కెప్టెన్ రావు బర్త్‌డే పార్టీ జోరుగా సాగిపోయింది.

అయితే ఆ పార్టీలో అందరికంటే ఎక్కువ అన్యాయం జరిగింది కేప్టెన్ రావుకే. తను సంవత్సరన్నరపాటు నంతోకష్టపడి పెంచిన మీసాలకూ తనకూ ఋణం తీరిపోయింది. తను ఆ ఆట ఆడకపోయినా బావుండును అనుకున్నాడు. ఏమనుకుంటే ఏం లాభం!? కాని ఒకందుకు కొంచెం సంతోషించాడు. తను ఆ పని చేస్తున్నది 'సరోజ' చెప్పినందుకు.

జలుబు మరియు ఫ్లూ?
పూర్తిగా విముక్తి పొందండి
'అనాసిన్'
తీసుకొనండి
నొప్పులు బాధలు, తలనొప్పి, పంటినొప్పి, బహిష్టు నొప్పులు, జలుబు, ఫ్లూ, జ్వరం, గొంతునొప్పి, మొదలైన వాటినుంచి పూర్తిగా నివారణ పొందండి.
తిరిగి నిజముగా స్వస్థత పొందండి
నికొలాస్ వారి తయారు ... మరియు ఉత్తమత మీకు గ్యారంటీ కలదు

అమ్మ నా కల్జానా స్వీకరిస్తోంటే నేను ఆశ్చర్యపడ్డాను!






కల్జానా-డి
విటమిన్‌తో ఉత్తేజకరమైన కాల్షియమ్
గర్భిణీ స్త్రీలకు, శిశువులను పెంచుతున్న తల్లులకు, ఎదుగుచున్న బాలలకు
GRS 55 TEL

# అంతా అమ్మాయి కోసం

మర్నాడు పొద్దున్న కేప్టెన్ రావును ఆనవాలు పట్టడానికి ఓ అయిదు నిముషాలు పట్టింది జనానికి. అడ్వొకేట్ ఆనందరావు ఇంట్లోకి వస్తూన్న కేప్టెన్ రావునిచూసి, "అదేమిట్రా—పాపం మీసాలు తీసేశావేం—ఎంత సరదాపడి పెంచావో!?" సానుభూతి వెలుపరిచాడు.

"ఆ! చేసింది నీ చెల్లెలేకదూ......అయినా పోనీ లెద్దూ. ఏం చేస్తాం!

"ఈ ఊరు వచ్చిన రోజు మొదలు చూస్తూనే ఉన్నాను ప్రతీవాళ్ళూ బావుండలేదనేవాళ్ళే—వాళ్ళ 'విమర్శ' వినలేక నేనే తీసేద్దామనుకుంటున్నాను. ఈ ఆటవంక పెట్టి తీసేశాను. ఏమయినా జనవాక్యం వినకతప్పదు" అనేశాడు కేప్టెన్ రావు.

సరోజ అటువచ్చి కేప్టెన్ రావునుచూసి, ఎవరో అనుకుని లోపలకు వెళ్ళిపోబోతూంటే "గుడ్‌మార్నింగ్" అని విష్ చేశాడు—కేప్టెన్ రావు.

పరిచితమైన కంఠంవిని వెనక్కి తిరిగి "మీరా! ఆనవాలు పట్టలేకపోయాను" అంటూ పలకరించింది సరోజ.

* * *

తరువాత జరిగిన కథ వివరంగా వ్రాయడం అనవసరం ప్రేమించడం అన్నది లేకపోవచ్చు. కొత్త స్నేహాలు మాత్రం ఏర్పడ్డాయి అంతే.

కేప్టెన్ రావుకి అసలు ఆ సంవత్సరమే మంచి సంబంధంచూసి చేసేద్దామనుకున్నారు మేజర్ రావు గారు. అయితే అది అనుకోకుండా కారణాంతరాల వల్ల వాయిదా వెయ్యబడింది మరో సంవత్సరం వరకూ.

* * *

మేజర్ రావుగారూ—ఆయన భార్య, కేప్టెన్ రావూ, లెక్చరర్ ప్రభాకరం మరికొందరు కేప్టెన్ రావు బంధువులూ రైలు ప్లాటుఫారంమీద నిలుచున్నారు... ..

"ఏం అల్లుడూ—కోడలు పిల్లరా లేదేమిటి!?" వంటరిగా వస్తూన్న ఆనందరావుని సరోజ రాలేదేం! అని అడుగుతున్నట్టుగా అడిగింది కేప్టెన్ రావుతల్లి.

"ఇప్పుడు ఎందుకండీ!?.... ఏం బావా! సరోజ అక్కయ్యకు ఈ వేసవిలో పెళ్ళి చేసేస్తున్నారు . . నువ్వు మళ్ళీ వచ్చినప్పుడు స్టేషనుకు ఏం ఖర్మ! నీతోనే వస్తుందిలే సరోజ ....అంతవరకూ నీ మొహం అద్దంలో చూసుకున్నప్పుడల్లా నీ చేతులు అనుకోకుండా మీసాలమీదకు వెళ్ళినప్పుడల్లా—సరోజ జ్ఞాపకం వస్తూనే ఉంటుంది కదూ" అంటూ నవ్వేశాడు ఆనందరావు ఆవిడ మాటలకు కేప్టెన్ రావుకి జవాబిస్తూ.

"ఏమయితేనేంకాని . .వచ్చినప్పటినుంచీ చెబుతే విన్నాడుకాదు. చివరకు కోడలుపిల్ల సాధించింది" అంటూ నవ్వేశాడు మేజర్ రావుగారు.

గార్డు విజిల్ ఊదటంతో మిలటరీ యూనిఫారమ్‌లోఉన్న కేప్టెన్ రావు ఠీవిగా—అలవాటు చొప్పున మీసాలు సర్దుకుంటూ (లేనివి ఉన్నాయనుకుని) కంపార్టుమెంటులోకి ఎక్కిపోయాడు.

అది చూసిన మేజరు రావుగారు, తక్కినవాళ్ళు నవ్వుతూ అక్కడే నిలుచుండిపోయారు. రైలు వెళ్ళిపోయింది. ★